







# కాసులు కొట్టు..?

# రిజిస్ట్రేషన్ పట్టు....

నిఘా ఇక్కడ నిద్రపోతుందా..? “నిత్య కృత్యంగా మారిన.. వసూళ్ల దందా...? రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల కాన్వెన్సీ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో నో రూల్స్ ... ఓన్లీ మనీ కాసులు కొట్టు రిజిస్ట్రేషన్ పట్టు...?డాక్యుమెంట్ రైటర్లతో తెరవెనక ఒప్పందాలు ఇది రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల సబ్ రిజిస్టార్ కార్యాలయం తంతు...? అది ఒక ప్రభుత్వ కార్యాలయం.. అక్కడ అంతా పైసా వసూల్ రాజ్యం నడుస్తుంది అందకారంలో జిల్లా అధికారులు...? అసలు రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల కాన్వెన్సీ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఎందుకు ఇంత విచ్చలవిడి ఎవరిచ్చిన స్వేచ్ఛ ఎందుకింత అధికార ఇచ్చ...? రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల కాన్వెన్సీ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో విచ్చలవిడిగా అక్రమ వసూళ్లు వసూళ్ళే ధ్యేయంగా పనిచేస్తూన్న సబ్ రిజిస్టార్...?



## పెచ్చరిల్లిన అవినీతి

స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం 1 (మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక) మే17 :నో రూల్స్ ... ఓన్లీ మనీ కాసులు కోట్టు రిజిస్ట్రేషన్ పట్టు డాక్యుమెంట్ రైటర్లతో తెరవెనక ఒప్పందాలు ఇది రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల సబ్ రిజిస్టార్ కార్యాలయంలో తంతు. అది ఒక ప్రభుత్వ కార్యాలయం.. అక్కడ అంతా పైసా వసూల్ రాజ్యం నడుస్తుంది అందకారంలో జిల్లా అధికారులు. అసలు రాజన్న సిరిసిల్ల జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖలో ఎందుకు ఇంత విచ్చలవిడి ఎవరిచ్చిన స్వేచ్ఛ ఎందుకింత అధికార ఇచ్ఛ. సిరిసిల్ల సబ్ రిజిస్టార్ కార్యాలయంలో విచ్చలవిడిగా అక్రమ వసూళ్లు జాప్యం వహిస్తున్న జిల్లా అధికారులు . అక్రమ వసూళ్లే ధ్యేయంగా పనిచేస్తూన్న సబ్ రిజిస్టార్. (మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక) వరుస కథనలలో భాగంగా వెలుగులోకి వచ్చిన మరీ కొన్ని సంచలనాత్మక నిజాలు సబ్ రిజిస్టార్ కార్యాలయంలో జరిగే అక్రమ వసూళ్లలో జిల్లాలోని పలువురు ప్రజా ప్రతి నిధులకి జిల్లా అధికారులకి సైతం వాటాలు అందుతున్నాయి అని జిల్లాలో గుసగుసలు. అంతే కాదు అసలు ఇంతకీ జిల్లాలో పలు కార్యాలయాలలో అక్రమ వసూళ్లు పరంపర నడుస్తున్నప్పటికి రాజన్న సిరిసిల్ల జిల్లా రిజిస్టార్ మౌనం వెనకాల కారణం ఏంటి ఎందుకు తాను తన అధీనంలో వున్న కార్యాలయాలలో జరుగుతున్నా అవినీతిని ఎందుకు పసికట్టలేకపోతున్నారు ఒక వేళ సిరిసిల్ల సబ్ రిజిస్టార్ వెనకాల వున్న అదృష్య శక్తి ఎవరు అనే పలు అనుమానాలకి దారి తీస్తుంది రోజురోజుకు సబ్ రిజిస్టార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోంది. డాక్యుమెంట్ నంబర్లను రిజిస్టర్‌లో నమోదు చేయాల్సిన అటెండర్లు పెన్సిల్‌తో కోడ్ వేసిపంపుతారు రిజిస్టార్ క్యాబిన్ లోకి అది చూసిన రిజిస్టర్ ముఖ బాషలో సైగలు ద్వారా పరసంటెజిల పరంపర మొదలవుతుంది డాక్యుమెంట్ రైటర్లు నేరుగా స్లాట్ బుక్కింగ్ తో సంబంధం లేకుండా పలువురు బడా బాబులకి స్లాట్ బుక్కింగ్ చేసి స్లాట్ వచ్చినదాకా ఆగలేను అని కొందరికి మరీ సపరేటు రేటు పిక్స్ చేస్తారు అనే గుసగుసలు వినపడుతున్నాయి అంతే కాదు వారికీ అరకొర పత్రాలు ఎం అయినా లేకపోయినా ఆ ఏర్పాట్లు కూడా పుష్కళంగానే ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం సిరిసిల్ల సబ్ రిజిస్టార్ కార్యాలయంలో కాసులు కొట్టు వెను వెంటనే రిజిస్ట్రేషన్ పట్టు అనే అనుమానాలు బలంగానే వినిపిస్తున్నాయి ఇప్పటికైనా జిల్లా అధికారి సిరిసిల్ల కాన్వెన్సీ రిజిస్ట్రేషన్ కార్యాలయం పై రెప్పవాల్చేనా సిరిసిల్ల సబ్ రిజిస్టార్ పై చర్యలు తీసుకునేనా అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ... సిరిసిల్ల సబ్ రిజిస్టార్ కార్యాలయంలో పరం పరిసెంటెజిల పరంపర తల రాత బాగోలేక అప్పులపాలై వున్న కొద్ది భూమిని తనకా రిజిస్ట్రేషన్ చేపించుకోవాలి అన్న రిజిస్టార్ కి సమర్పించుకోవాల్సిందే




అతి త్వరలో మీ ముందుకు మరో ఎపిసోడ్ 2( మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక )లో వేచి చూడండి